TGTEL/25/A0827

# ప్రజా దివాన్

తెలుగు దినపత్రిక

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

| Telangana sirisilla<br>తెలంగాణ సిరిసిల్ల | Volume:01<br>సంపుటి:01 | Issue: 158<br>సంచిక: 158 | Thursday<br>శుక్రవారం | MAY - 01 2026<br>01-04-2026 | page's: 8<br>పేజీలు : 8 | Rs:4/-<br>వెల.రూ. 4.00 |
|---|---|---|---|---|---|---|

# జవాబుదారీతనం పెంచేందుకే

## సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్‌తో జవాబుదారీతనం





### విద్యార్థులకు సకాలంలో పాఠ్య సామగ్రి అందాలి

- వస్తువుల నాణ్యత విషయంలో రాజీపడొద్దు
- ప్రతి విద్యార్థి నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలి
- సంక్షేమ శాఖలపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

విద్యార్థులకు అవసరమైన సామగ్రి అంతా సకాలంలో అందేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దుస్తులు, నోటు పుస్తకాలు, ఇతర సామగ్రి సకాలంలో అందితే విద్యార్థులు చదువుపై పూర్తి స్థాయిలో శ్రద్ధ చూపుతారని సీఎం అన్నారు. విద్యా శాఖతో పాటు బీసీ, మైనారిటీ, గిరిజన సంక్షేమ శాఖలు, ఎస్సీ డెవలప్‌మెంట్ శాఖల పరిధిలోని విద్యా సంస్థల్లోని విద్యార్థులకు అందజేసే సామగ్రి సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్‌పై ముఖ్యమంత్రి గురువారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. గతంలో ఏ శాఖకు ఆ శాఖ ప్రొక్యూర్‌మెంట్, సరఫరా చేపట్టడంతో ఏకరూపత లోపించడంతో పాటు అనేక అక్రమాలు చోటుచేసుకునేవని... వాటిని అరికట్టేందుకు సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానాన్ని తీసుకువచ్చామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో దుస్తులు, నోటు పుస్తకాలు, ట్రంక్ పెట్టెలు, ఇతర సామగ్రి సరఫరాకు సంబంధించి ఏ శాఖకు ఆ శాఖ చేపట్టడంతో అవకతవకలకు ఆస్కారం ఉండేదన్నారు. అటువంటి అవకతవకలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని సీఎం స్పష్టం చేశారు. సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానంతో జవాబుదారీతనం పెరుగుతుందని సీఎం అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రయత్నం చేస్తుందని... సరఫరాదారుల ప్రయోజనాలు కాపాడేందుకు కాదన్నారు. విద్యార్థులకు అందజేసే నోటు పుస్తకాలు, ట్రంక్ పె÷–టటెలు, ప్లేట్లు, గ్లాసులు, ట్రాక్ షూట్లు, బెడ్ షీట్లు, స్కూల్ బ్యాగ్లు, ఐడీ కార్డులు, యూనిఫాంలు అన్నీ నాణ్యమైనవే ఉండాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యతతో పాటు సకాలంలో అందడంపైనా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జూన్ 15 నాటికి విద్యార్థులకు అవసరమైన సామగ్రి అంతా అందాలని,

## తమిళనాట డీఎంకే..

### పశ్చిమ బెంగాల్‌లో భాజపా: టుడేస్ చాణక్య



- బీజేపీ: 192 స్థానాలతో భారీ విజయం సాధించి అధికారంలోకి వచ్చే అవకాశం ఉంది. ఓట్ల శాతం: 48%.
- తృణమూల్ కాంగ్రెస్ : 100 స్థానాలకు పడిపోనుంది. ఓట్ల శాతం: 38%.
- ఇతరులు: 0-2 స్థానాలు పొందే అవకాశం ఉంది.

తమిళనాడు ఎన్నికల్లో డీఎంకే కూటమి మరోసారి అధికారంలోకి రానుందని మెజారిటీ సర్వేలు అభిప్రాయపడగా.. నేడు విడుదలైన టుడేస్ చాణక్య సంస్థ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తంచేసింది. 234 స్థానాలకు గానూ 125 స్థానాలు రావొచ్చని అంచనా వేసింది. అయితే, తమిళనాట కొత్తగా బరిలోకి దిగిన విజయ్ పార్టీ టీవీకేకు.. అన్నాడీఎంకే కూటమి కంటే ఎక్కువ స్థానాలు వస్తాయంటూ పేర్కొంది. ఆ పార్టీకి 63 స్థానాలు రావొచ్చని తెలిపింది. అన్నాడీఎంకే కూటమి 45 స్థానాలతో మూడో స్థానంలో నిలవొచ్చంది. ఓట్ల శాతం పరంగా చూస్తే డీఎంకే కూటమికి 39 శాతం, టీవీకేకు 30 శాతం, అన్నాడీఎంకే కూటమికి 27 శాతం ఓట్లు రావొచ్చని (3 శాతం అటూఇటుగా) అంచనా వేసింది.

**పశ్చిమ బెంగాల్‌లో భాజపాకే అవకాశం!**

ఉత్కంఠగా సాగిన పశ్చిమ బెంగాల్ పోరులో భాజపాకు విజయావకాశాలు ఉన్నాయని టుడేస్ చాణక్య సర్వే సంస్థ అభిప్రాయపడింది. 294 స్థానాలకు గానూ 192 స్థానాలు (11о/–) ఆ పార్టీకి రావొచ్చని అంచనా వేసింది. పేజి 2లో ▶

## కుప్పం ఎయిర్‌పోర్టు భూసేకరణకు మార్గం సుగమం




దిల్లీ: కుప్పం విమానాశ్రయ భూసేకరణకు మార్గం సుగమమైంది. 150 ఎకరాల సేకరణ నోటిఫికేషన్లపై జోక్యం చేసుకోబోమని సుప్రీం కోర్టు తెలిపింది. భూసేకరణను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను ఇటీవల ఏపీ హైకోర్టు కొట్టేసింది. దీంతో ఉన్నత న్యాయస్థానం తీర్పుపై పలువురు సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. ప్రజాప్రయోజనం స్పష్టంగా నిరూపించలేదని పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదించారు. సామాజిక ప్రభావం అంచనా నివేదిక తమకు ఇవ్వలేదన్నారు. అభ్యంతరం చెప్పే అవకాశం తమకు హైకోర్టులో ఇవ్వలేదని జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం.. హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. భూసేకరణకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను తోసిపుచ్చింది.


## ఏపీ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదల

- 85.25 శాతం ఉత్తీర్ణత నమోదు
- 87.90 శాతం ఉత్తీర్ణతతో బాలిలు టాప్
- 96.07శాతంతో పార్వతీపురం మన్యం జిల్లా ఫస్ట్
- ఫలితాలు విడుదల చేసిన మంత్రి లోకేశ్

ఏపీ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. గురువారం ఉదయం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఫలితాలను ప్రకటించారు. టెన్త్ ఫలితాల్లో 85.25 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది 81.14 శాతం ఉత్తీర్ణతతో పోలిస్తే ఈసారి మెరుగైన ఫలితాలు వచ్చాయి. టెన్త్ ఫలితాల్లో బాలికలు ముందంజలో ఉన్నారు. బాలికలు 87.90 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 82.68 శాతం ఉత్తీర్ణత పొందారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరిగింది. 72.8 నుంచి 78.39కి ఉత్తీర్ణత శాతం పెరిగింది. వాట్సాప్ 'మన మిత్ర' సేవ ద్వారా 9552300009కు మెజేజ్ పంపి ఫలితాలను తెలుసుకోవచ్చు. పేజి 2లో ▶




## ఘూట్ రోడ్డులో ఆటో బోల్తా.. నలుగురి మృతి




పాలకొండ: పార్వతీపురం మన్యం జిల్లాలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పాలకొండ నుంచి సీతంపేట వెళ్లే మార్గంలోని ఘాట్ రోడ్డులో ఓ ఆటో బోల్తా పడిన ఘటనలో నలుగురు మృతి చెందారు. మరో ఐదుగురికి గాయాలయ్యాయి. బొబ్బిలి నుంచి పార్వతీపురం వెళ్తుండగా ప్రమాదం జరిగింది. క్షతగాత్రులకు పాలకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. మృతుల్లో ఆటో డ్రైవర్‌తోపాటు ముగ్గురు మహిళా ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. వారిని సీతంపేట ఏజెన్సీకి చెందిన గిరిజనులుగా పోలీసులు భావిస్తున్నారు.

## టెన్త్ ఫలితాల్లో సత్తా చాటిన బిసి గురుకులాలు

### 96.02 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు

### అభినందనలు తెలిపిన మంత్రి సవిత



ఆంధ్రప్రదేశ్ పదో తరగతి ఫలితాల్లో ఎంజేపీ బీసీ గురుకుల పాఠశాలలు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నాయి. ఈసారి 96.02 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్ర స్థాయిలో రెండో స్థానంలో నిలిచాయి. ప్రభుత్వ పరిధిలో విద్యార్థుల సంఖ్యాపరంగా ఉన్న గురుకులాల్లో ఎంజేపీ సంస్థలు అగ్రస్థానంలో నిలవడం విశేషం. విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించేలా, నరవాడ ఎంజేపీ పాఠశాలకు చెందిన విద్యార్థులు 596, 593 మార్కులు సాధించి విశిష్ట ఫలితాలు నమోదు చేశారు. పేజి 2లో ▶

## సమ్మక్క- సారలమ్మ ట్రైబల్ వర్సిటీ పనులు త్వరలో ప్రారంభం: కిషన్‌రెడ్డి



- ట్రైబల్ వర్సిటీ: సమ్మక్క-సారలమ్మ సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి.
- ప్రధాని మోదీ పర్యటన: మే 10న ప్రధాని మోదీ హైదరాబాద్ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా రూ. 7,823 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు.
- పెట్రోలియం టెర్మినల్: హైదరాబాద్‌లో పెట్రోలియం ఉత్పత్తులకు సంబంధించిన కొత్త టెర్మినల్‌ను ప్రధాని ప్రారంభించనున్నారు.


2లో..

హైదరాబాద్: సమ్మక్క- సారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. మే 10న హైదరాబాద్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ.. రూ.7,823 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తారని చెప్పారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో కేంద్రమంత్రి ఈమేరకు మీడియాతో మాట్లాడారు. "హైదరాబాద్‌లో పెట్రోలియం ఉత్పత్తులకు సంబంధించి టెర్మినల్‌ను ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. మహబూబ్‌నగర్‌లో రూ.3,175 కోట్ల విలువైన జాతీయ రహదారి పనులకు వర్చువల్‌గా శ్రీకారం చుట్టనున్నారు. హఫీజ్‌పేట, జోగులాంబ రైల్వేస్టేషన్లను, కాజీపేట– విజయవాడ మధ్య మూడో రైల్వే లైన్‌ను ప్రారంభించనున్నారు.

## రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన



## వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు



# మే డే పోరాట స్ఫూర్తితో కార్మిక లోకం ఐక్యం కావాలి

**- జిల్లావ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో ఎర్రజెండా రెపరెపలాడాలి**
**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



కొత్తగూడెం : మే డే పోరాట స్ఫూర్తితో కార్మిక లోకం అంతా ఐక్యం కావాలని, జిల్లావ్యాప్తంగా ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. గురువారం కొత్తగూడెంలోని సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మే 1వ తేదీన జిల్లాలోని కార్మిక క్షేత్రాలు, శ్రామిక అడ్డాలు, బస్తీలు, గ్రామాలు, పార్టీ మరియు యూనియన్ కార్యాలయాలతో పాటు సింగరేణి బొగ్గుగనుల పరిధిలో ఎర్రజెండాను ఎగురవేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎనిమిది గంటల పనిదినం కోసం చికాగో నగర వీధుల్లో కార్మికులు చిందించిన రక్తం వృధా కాలేదని, ఆ పోరాట ఫలితమే నేడు కార్మికులు అనుభవిస్తున్న హక్కులని గుర్తు చేశారు. పెట్టుబడిదారీ వర్గాల అణచివేతను ఎదిరించి, శ్రమశక్తి విలువను ప్రపంచానికి చాటిచెప్పిన రోజు మే డే అని కొనియాడారు. 1886లో అమెరికాలోని చికాగోలో కార్మికులు చేసిన ఆందోళనలు ప్రపంచ చరిత్రనే మార్చివేశాయని, నాటి పోరాట స్ఫూర్తి నేటికీ శ్రామిక వర్గానికి దిశానిర్దేశం చేస్తోందని అన్నారు. గాలి, నీరు లేని చీకటి గనుల్లో పనిచేసే బొగ్గు గని కార్మికుల నుండి, ఎండనక వాననక రెక్కలు ముక్కలు చేసుకునే వ్యవసాయ కూలీల వరకు అందరికీ మే డే ఒక ఆత్మగౌరవ ప్రతీక అని పేర్కొన్నారు. ప్రస్తుత తరుణంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేస్తూ, యజమానులకు కొమ్ముకాస్తోందని ఆయన విమర్శించారు. కష్టజీవుల హక్కులను కాలరాసే ఏ శక్తినైనా ఎర్రజెండా ముందు తలవంచాల్సిందేనని హెచ్చరించారు. కార్మికుల మధ్య చీలికలు తెచ్చే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి, సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే కుట్రలు జరుగుతున్నాయని, వాటిని తిప్పికొట్టేందుకు కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. బానిసత్వం నుండి విముక్తి పొంది, గౌరవప్రదమైన జీవితం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతి గ్రామంలోనూ, ప్రతి పని ప్రదేశంలోనూ మే డే వేడుకలను నిర్వహించి, ర్యాలీలు మరియు సదస్సుల ద్వారా కార్మికులను చైతన్యపరచాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కార్మిక హక్కుల రక్షణ కోసం సిపిఐ నిరంతరం పోరాడుతుందని, ఈ మే డే వేడుకలు ఆ పోరాటాలకు పునరంకితం కావాలని ఆయన ఆకాంక్షించారు. సమావేశంలో నాయకులు కంచర్ల జమలయ్య, నరాటి ప్రసాద్, కందుల భాస్కర్, గొనె మణి తదితరులు పాల్గొన్నారు.

# సడక్ వినోద్ ఆధ్వర్యంలో ఆశ హాస్పిటల్ మెగా ఉచిత వైద్య శిబిరం

**-ఆశ హాస్పిటల్ మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన సడక్ వినోద్ 35 వార్డ్ కౌన్సిలర్**




ఈరోజు 35 వార్డ్ కౌన్సిలర్ సడక్ వినోద్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల వరకు ఉచితంగా ప్రజలకు మెడిసిన్స్ మరియు డాక్టర్లు ప్రజలకు బిపి మరియు షుగర్స్, టెస్ట్ చేయించారు. ఉచితంగా మెడిసిన్స్ అన్ని రకాల సేవలు నిర్వహించారు. 35 వార్డు కౌన్సిలర్ సడక్ వినోద్ అందుబాటులో ఉండి అన్ని విధాల ప్రజలకు సేవలు నిర్వహించారు. కౌన్సిలర్ సడక్ వినోద్ దగ్గరుండి ప్రజలకు అందరికీ సేవలు అందించారు. ఆశా హాస్పిటల్ డాక్టర్ అజీజ్ మహమ్మద్, డాక్టర్ అపర్ణ గాయని మరియు సిబ్బంది పాల్గొన్నారు. మరియు 35 వార్డ్ సడక్ రాజు, సడక్ అరుణ్, చింతలూరి చరణ్, సడక్ శీను, కలిగాట్ శ్రీనివాస్, అజీమ్, శిబాన్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్ యజమానులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ అంకిత్





కొత్తగూడెం : జిల్లాలో తలేత్తున్నటువంటి పెట్రోల్, డిజిల్ లబ్యత గురరించి కలెక్టర్ ఢ జిల్లా మేజిస్ట్రేట్ పెర్రోల్ బంక్ యజమానులతో ఎల్ పి జి డిస్ట్రిబ్యుటర్స్ తో సమీక్షా సమవేషము నిర్వహించినారు, కలెక్టర్ సదరు పెట్రోల్ బంక్ యజమానులతో ప్రజలు పడుతున్నటువంటి అవస్థలను తెలియ చేసారు, పెట్రోల్ బంక్ లు నిర్వాహకులు ప్రజలకు అన్ని వేళల అందుబాటులతో ఉండి డిజిల్, పెట్రోల్ ఎల్ పి జి అందివ్వాలని తెలియ చేస్తారు. చమురు కంపెనీ ల నుండి ఉత్పత్తులు సకాలములో ఇండెంట్ లు పెట్టి ముందోస్తూగా పెట్రోల్ డిజిల్ బంక్ లలో సమృద్ధిగా ఉంచుకోవాలని సూచించారు. చమురు కంపెనీ లకు సంబందించిన బి పీ సీ ఎల్, ఐ ఓసీల్ సేల్స్ ఆఫీసర్ లు ఈ సమావేశానికి హాజరుకాగ హెచ్ పీ సీ ఎల్ సేల్స్ ఆఫీసర్ సమావేశానికి హాజరు కానందుకు సరియైన వివరములు తెలియలేదని వారురానందుకు కారణాలు అడిగారు. పెట్రోల్ బంక్ నిర్వాహకులు వారు తాము ఇండెంట్ లు పెట్టిన కూడా చమురు కంపెనీ లు సకాలములో పెట్రోల్, డిజిల్ పంపిణీ చెయ్యట్లేదు అని తెలియ చేసారు. పెట్రోల్ బంక్ నిర్వాహకులు వారు పెట్టిన ఇండెంట్ లను నిర్వాహకులకు తెలియ కుండానే ఇండెంట్ లను రద్దు చరేసి మరల కొత్తవి పెట్టమంటున్నారని దీని వల్ల వారికి పెట్రోల్ ఉత్పత్తులు సకాలములో అందట్లేదు అని తెలియ చేసారు. కలెక్టర్ ఈ వివరములు అన్ని తెలుసుకుని ప్రజలందరికి పెట్రోల్ ఉత్పత్తులు నిత్యవసరాలకు, వ్యవసాయ అవసరాలకు, పరిశ్రమల అవసరాలకు ఆటంకము లేకుండా అందచేయాలనీ ఈ ఉత్పత్తులు బ్లాకు మార్కెటింగ్ కాని, అక్రమముగా అధిక రేట్ లకు అమ్మడము కాని చేయరాదని హెచ్చరించారు, ఎవరైనా ప్రజలకు ఇబ్బంది కలిగించే చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేసిన చో చట్ట ప్రకారము గ కట్టిన చర్యలు తీసుకుంటామని డీలర్లకు డిస్ట్రిబ్యుటర్స్ ని హెచ్చరించారు. ఈ కార్యక్రమము లో అంకిత్, కలెక్టర్ ఢ జిల్లా మేజిస్ట్రేట్, డి. వేణుగోపాల్, అదనపు కలెక్టర్, ఎ.ప్రేం కుమరోర్, జిల్లా పౌర సరఫరాల అధికారి పాల్గొన్నారు.

# మామిడిపల్లిలోని సెయింట్ పాల్స్ స్కూల్లో ఎస్ ఎస్ సి ఫలితాలు ప్రభంజనం సృష్టించిన విద్యార్థులు



మామిడిపల్లి లోని సెయింట్ పాల్స్ హై స్కూల్ ఈ సంవత్సరం నిర్వహించిన ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ప్రశంసనీయమైన ఫలితాలు సాధించారు. మొత్తం 79 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 74 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో 55 మంది డిస్టింక్షన్, 17 మంది ఫస్ట్ క్లాస్, 2 మంది సెకండ్ క్లాస్‌లో ఉత్తీర్ణులయ్యారు. ఈ సంవత్సరం 20 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం విశేషం. అత్యధికంగా 547 మార్కులు సాధించిన పల్లికొండ కీర్తన పాఠశాలకు కీర్తి తీసుకొచ్చింది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మరియు ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను అభినందించారు.

# అశ్వారావుపేట నియోజకవర్గంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె



అశ్వారావుపేట నియోజకవర్గంలో దమ్మపేట మండలం అశ్వరావుపేట మండలం లో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, విస్తృతంగా పర్యటిస్తూ పలు శుభకార్యాలలో పాల్గొన్నారు,అశ్వరావుపేట మండలంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి కావలసిన స్థలాని మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ మరియు అధికారులతో కలసి పరిశీలించారు,మున్సిపల్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు వైద్య సేవలు,పేషెంట్లు కు కల్పిస్తున్న వైద్య సదుపాయాలపై ఆరా తీశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అత్యవసర సేవలు అందుబాటులో ఉంచాలని, వైద్యులు సాధ్యమైనంత వరకు ప్రాథమిక వైద్యాన్ని అందించాలనీ, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే పెద్ద ఆసుపత్రి కి రెఫరల్ చెయ్యాలని ఈ సందర్భంగా సిబ్బంది కు సూచించారు

# నిరుపయోగంగా మినీ వాటర్ ట్యాంక్.... అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

**- ట్యాంకులను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్న ప్రజలు**



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో ప్రజా అవసరాల పట్ల అధికారులు చూపుతున్న నిర్లక్ష్యంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. త్రాగునీరు మరియు గృహ అవసరాల కోసం ఏర్పాటు చేసినటువంటి మినీ వాటర్ ట్యాంక్ లో నిరుపయోగంగా మారడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వం హయాంలో అప్పటి కమిషనర్ మరియు ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వార్డుల్లో ఏర్పాటు చేశారు. ప్రస్తుత అధికారులు మరియు ప్రజాప్రతినిధులు ఈ ట్యాంకుల నిర్వహణను గారికి వదిలేశారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి సమస్యను ఎన్నిసార్లు అధికారంలో దృష్టికి తీసుకువెళ్లిన చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. కేవలం ఓట్ల కోసమే రాజకీయాలు చేసే నాయకులకు రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెబుతామని ప్రజల హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మినీ వాటర్ ట్యాంకును పునరుద్ధరించాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

# ఆత్మకూరులో వేణుగోపాల స్వామిని దర్శించుకున్న ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



ఆత్మకూరు గ్రామంలో పర్యటించిన హనుమకొండ డిసిసి అధ్యక్షులు మరియు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి నరసింహా స్వామి జయంతి సందర్భంగా పురాతన స్వయంభూ వేణుగోపాల స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆయనకు స్వాగతం పలికి, స్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# గవిచర్లలో ఉపాధిహామీ పనులను ప్రారంభించిన

**- గ్రామ సర్పంచ్ భాష పాక సదయ్య**



గురువారం గవిచర్ల గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా మన గ్రామ ఊర చెరువు లో పూడిక రాగడి తీయుటకు ప్రారంభించిన గ్రామ సర్పంచ్ భాష పాక సదయ్య మరియు వార్డ్ మెంబర్స్ అచ్చ వర్ష గూడ రమ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అచ్చ నాగరాజు ఫీల్డ్ అసిస్టెంట్ శీలం లింగమూర్తి ఉపాధి హామీ కూలి గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బాషి పాక అశోక్ ఎల్లుండ భాస్కర్ సోషల్ మీడియా ప్రతినిధి మహబుపాష యార రఘు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ఎంపీడీవో..

- ఎంపీడీవో ప్రవీణ్ కుమార్



దోమకొండ మండలంలోని సంగమేశ్వర్ గ్రామపంచాయతీ పరిధిలోగల ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి నర్సరీ ని పరిశీలించిన ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మరియు గ్రామ సర్పంచ్ గారు సందర్శించి అక్కడ ఉన్న మొక్కలను పరిశీలించడం జరిగింది మరియు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం విషయంలో నిర్మిస్తున్న ఇండ్లను పరిశీలించడం జరిగింది తర్వాత గ్రామ పరిధిలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది గ్రామంలో త్రాగునీటి సమస్య మరియు పారిశుధ్య లోపం లేకుండా చూసుకోవాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శిని ఆదేశించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ సర్పంచ్ శ్రీనివాసరావు గ్రామ పాలక వర్గ సభ్యులు పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి హాజరైనారు

# చంద్ర సాగర్ వాగు నుండి ఇసుక అక్రమ రవాణా

ఇసుక డంప్ ను గుర్తించి సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల పరిధిలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న అక్రమ ఇసుక రవాణా వ్యవహారం బయటపడింది. ప్రభుత్వం అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై గ్రామస్తులు అచ్చంపేట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే బుడ్డ తండా గ్రామానికి చెందిన నేనావత్తుల శ్రీరామ్ మరియు నేనావకీర అనే ఇద్దరు వ్యక్తులు చంద్రసాగర్ వాగు నుండి ఇసుకను అక్రమంగా రవాణా చేసి రంగాపూర్ శివారులోని సర్వే నంబరు 103/53 లో ఉన్న తన సొంత పురం నిలువ చేసుకొని రాత్రి సమయాలలో ట్రాక్టర్ ద్వారా ఇసుకను విక్రయిస్తూ అక్రమ వ్యాపారం సాగిస్తున్నాడు. స్థానికులు ఈ విషయాన్ని గమనించి పొలం వద్దకు వెళ్లి చూడగా , అదేవిధంగా చుట్టుపక్కల రైతులను కూడా విచారించగా ఈ అక్రమ రవాణా నిజమని తేలింది. దీంతో రెవెన్యూ అధికారులు విలేకరుల సమక్షంలో ఇసుకను సీజ్ చేయడం జరిగింది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# వడదెబ్బ మరియు రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు

- మన్ననూర్ గ్రామంలో టిఎస్ఎస్ భాస్కర్ బృందం



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలో వడదెబ్బ మరియు రోడ్డు భద్రతలపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్ భాస్కర్ బృందం అవగాహన కల్పిస్తూ ఎవరికైనా వడదెబ్బ కు గురైతే వెంటనే వారిని నీడ ఉన్న చల్లని ప్రదేశానికి చేర్చాలి అదేవిధంగా విద్యుత్తుగా ఉన్న దుస్తులను బదులుగా చేసి తడిగుడ్డతో ఒళ్లంతా తుడవాలి. సమృద్ధిగా నీరు తాగించాలి అదేవిధంగా ఎలాంటి ఆహార పదార్థాలు తినిపించవద్దు, తాగించవద్దు అని బాధితుడిని వెంటనే వైద్యుని దగ్గరికి తీసుకెళ్లి ప్రధమ చికిత్స చేయించాలని సూచించారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల అత్యవసరం ఉంటేనే సమయంలో బయటికి రావాలని తెలిపారు.

# హిందూ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథిగా దత్తాత్రేయ

వాంకిడి మండలంలో ని ఖమాన గ్రామంలో హిందూ సమ్మేళన నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన హిందూ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దత్తాత్రేయ ఆశ్రమం పురాన్ పేట్ భీంగల్ నిజామాబాద్ నుండి విచ్చేసిన పూజ శ్రీ విశ్వాత్మ నందగిరి స్వామి ప్రవచనం చేస్తూ నేడు హిందూ సమాజం నిస్వార్థంతో పనిచేయాల్సిన అవసరం ఉంది ప్రతి కుటుంబంలో కనీసం నలుగురు పిల్లలు ఉండే విధంగా సంతానాన్ని పొందాలని అదేవిధంగా అందరూ ఐక్యంగా ఉండి గోమాతని పర్యావరణాన్ని భూమాతని రక్షించాల్సిన అవసరం ఉందని తల్లిదండ్రులను గౌరవించాలని వారే సృష్టికి మూలాధారమని తెలియజేశారు పాశ్చాత్య సంస్కృతిని విడనాడి స్వదేశీ వస్తువులను మన సనాతన హిందూ ధర్మాన్ని ఆచరించాలని వారు సూచించారు అదేవిధంగా మహిళ ప్రవక్త మామిడిపల్లి వరలక్ష్మి గారు మాట్లాడుతూ మన భారతదేశంలో స్త్రీకి ఉన్న గొప్పతనాన్ని వివరించారు సనాతన ధర్మాం మన సంస్కృతికి విశిష్టతను ఆడపిల్లలకు ప్రతి విషయంలో వారి మాతృమూర్తి అన్ని విషయాలు చెప్పి పిల్లలను తగు జాగ్రత్తలు ధైర్యంగా ఏ విధంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మాతృమూర్తులపైనే ఉంటుందని ప్రతి విషయం తల్లిదండ్రులు వారి పిల్లలకి చక్కగా వివరించాలని తెలియజేశారు పంచ పరివర్తన కార్యక్రమం గురించి చక్కగా వివరించారు మరియు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మంచిర్యాల జిల్లా ప్రచారక్ శ్రీ బోయ నాగరాజు గారు హిందూ సంస్కృతిలో ఆయుధానికి ఒక విశిష్టమైన స్థానం ఉందని దసరా పండుగలకి మనం ఆయుధ పూజ చేయడం అనేది మన ఆచారంగా ఆయుధాన్ని ధరించడం అనేది మనకు మన సనాత ధర్మం నేర్పుతున్నది భారతీయులలో అనైక్యత వల్లనే 200 సంవత్సరాలు బ్రిటిష్ పరాయి వారి పాలనలో బానిసత్వానికి గురైనది ఇప్పుడు కూడా చాలా విదేశీ కంపెనీలు మన దేశంలో వచ్చి వివిధ ఉత్పత్తులతో ప్రారంభించి మన ద్వారా సంపాదించిన ఆస్తిని మన సనాతన ధర్మ నిర్మూలనకి ఖర్చు చేయబడుతున్నది కాబట్టి స్వదేశీ వస్తువులను కొనడం ద్వారా మన



ఆదాయాన్ని పెంచి మన దేశ అభివృద్ధిలో పాలుపంచుకునే అవకాశా న్ని పొందవచ్చని తెలియచేశారు, ఈ కార్యక్రమంలో ఖమన గ్రామ పెద్దలు ,మహిళలు, బాలురు, బాలికలు ,దాతలు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ సభ్యులు భోగ మధుకర్ కుడిపాక వేణుగోపాల్ శ్రీనివాస్ చీదర్ల నరేష్, చిదురాల మధుకర్, వేణు గ్రామ సర్పంచ్ గేడం సునీత ఉప సర్పంచ్ లో వాడే లవ్ కుమార్ , హిందూ సమ్మేళన నిర్వహణ కమిటీ అధ్యక్షులు సండే శంకర్ ఉడుతల శంకర్, పోశయ్య, గోల్ల, మేతె రాజయ్య , డోకె భీమ్ రావు తదితరులు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రణీత వివాహ ప్రధాన ఉత్సవంలో మడే పూర్ణిమ

- ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ

ములుగు జిల్లా తాడ్వాయి మండలం కట్టు నర్సాపూర్ గ్రామంలో మంకిడి లక్ష్మీనరసయ్య సత్తమ్మ దంపతుల కుమార్తె ప్రణీత వివాహ ప్రధాన ఉత్సవంలో ప్రత్యేక ఆహ్వానితురాలిగా మడే పూర్ణిమ ములుగు జిల్లా తాడ్వాయి మండలం కట్టు నర్సాపూర్ గ్రామంలో మంత్రి లక్ష్మీనరసయ్య సత్తమ్మ కుమార్తె ప్రణీత వివాహ ప్రధానోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితురాలిగా ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ హాజరై కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు ఆదివాసి ప్రజలు మడే





పూర్ణిమ హాజరైనందున చాలా ఆనందాన్ని వెలిబుచ్చారు ఆదివాసి ప్రజానీకం వారి సాంప్రదాయ పద్ధతులలో నిర్వహించే వివాహ ప్రధానోత్సవానికి వారు వచ్చి దగ్గరుండి సాంప్రదాయ రీతిగా కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని వారు తమ అభిమానాన్ని చాటుకున్నారు మడే పూర్ణిమ వారితో మాట్లాడుతూ మీ ప్రేమానురాగాలు నాతో ఉంటే నేను చాలా ధైర్యంగా ఉన్నట్లు అనిపిస్తుందని ఎప్పుడూ తమకు రుణపడి ఉంటానని ఆదివాసి ప్రజలతో కలిసి నడవడంలో ఎప్పుడు వెనకాడబోయేది లేదని ప్రజలతో మమేకమైతు ప్రతి ఇంటి బిడ్డగా నన్ను చూసుకుంటున్నారని ప్రతి కుటుంబంలో జరిగే ప్రతి కార్యక్రమానికి ప్రేమతో నన్ను ఆహ్వానించి నామీద ఎనలేని అభిమానాన్ని చూపించడాన్ని ఆ దేవుడు నాకు ఇచ్చిన అదృష్టంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా గుర్తు చేశారు వీరితోపాటు మేడారం సమ్మక్క సారలమ్మ పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు వారి సతీమణి భారతక్క ఆదివాసి బంధు మిత్రులందరూ పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల హవా 98% ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాలలు

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో కార్పొరేట్ స్కూల్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి జయకేతనం ఎగరవేశారు 2025 2026 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో పెనుబల్లి మండలంలోని ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలు 97.30% ఉత్తీర్ణత సాధించింది మండలంలోని ఏడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 204 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవగా 1994 మంది విద్యార్థులు 96%తో ఉత్తీర్ణత సాధించారు అదేవిధంగా మండలంలోని ఏడు రెసిడెంట్షియల్ పాఠశాలలో 42 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుగా 412 మంది 98%తో ఉత్తీర్ణత సాధించారు మూడు ప్రైవేట్ స్కూళ్లలో 148 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవగా 99%తో 146 మంది ఉత్తీర్ణత సాధించారు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రేపల్లె కావ్య 556 ఎస్ జాహ్నవి 518 మార్కులతో ప్రథమ ద్వితీయ ఫలితాలు సాధించారు రెసిడెన్షియల్ పాఠశాలలో ఉలాస రాజేశ్వరి 571 కొప్పుల లావణ్య 562 మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించారు ప్రైవేట్ స్కూళ్లలో ఇమ్మడి సుస్మిత 588 ఎం కీర్తి586మార్కులు సాధించి ప్రతిభను చాటారు





ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు

# తాడ్వాయిలో 'పది' ఫలితాల జోరు గురుకులాలు, ప్రైవేట్ పాఠశాలల క్లీన్ స్వీప్..

ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో తాడ్వాయి మండలం అద్భుతమైన ప్రతిభ కనబరిచింది. మండలంలోని విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించి మండలానికి గర్వకారణంగా నిలిచారు. ఈ విజయాలపై మండల విద్యాశాఖాధికారి (ఎం ఈ ఓ) రామస్వామి హర్షం వ్యక్తం చేస్తూ వివరాలను వెల్లడించారు. విజయకేతనం ఎగురవేసిన పాఠశాలలు మండలంలోని విద్యా సంస్థలు సాధించిన ఫలితాలు ఇలా ఉన్నాయి: గురుకుల పాఠశాలలు: మండలంలోని అన్ని గురుకుల పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించి తమ ప్రత్యేకతను చాటుకున్నాయి.ప్రైవేట్ పాఠశాలలు: ప్రైవేట్ విద్యాసంస్థలు కూడా పోటాపోటీగా శ్రమించి 100 శాతం ఫలితాలను నమోదు చేశాయి. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు సైతం అద్భుతంగా రాణించి 99 శాతం ఉత్తీర్ణతతో ప్రైవేట్ సంస్థలకు దీటుగా నిలిచారు.విద్యాధికారి ప్రశంసలు ఈ సందర్భంగా ఎంఈఓ రామస్వామి మాట్లాడుతూ, ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు మరియు నిరంతరం శ్రమించిన ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదవడం వల్లే ఈ ఘనత సాధ్యమైందని ఆయన కొనియాడారు."గెలుపు ఓటములు సహజం.. అధైర్యపడొద్దు"పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేకపోయిన విద్యార్థులు కుంగిపోవద్దని రామస్వామి ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. "జీవితంలో గెలుపు ఓటములు సహజం. ఒక పరీక్షలో ఫెయిల్ అయినంత మాత్రాన జీవితం ముగిసిపోదు. ఫెయిల్ అయిన విద్యార్థులు అధైర్య పడకుండా, తిరిగి పట్టుదలతో శ్రమించి విజయం సాధించాలి" అని ఆయన హితవు పలికారు.ఈ అద్భుత ఫలితాలతో తాడ్వాయి మండలంలో పండుగ వాతావరణం నెలకొంది.

# ఆర్టిఐ చట్టం సెక్షన్ 19 (1) అమలులో ఫస్ట్ అప్పిలేట్ అధికారుల పాత్ర అత్యంత కీలకం.

**- తప్పుడు సమాచారం ఇచ్చిన పిఐఓ లపై స్పష్టమైన చర్యలు తీసుకోవాలి!..**
**- ఆర్టిఐ వరంగల్ జిల్లా అసెంబ్లీ ఇన్చార్జి కూస సుదర్శన్...**

వరంగల్ జిల్లా చెన్నారావుపేట సమాచార హక్కు చట్టం 2005 ఉద్దేశం ప్రజలకు ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకతను కనిపించడం కోసం ఆ లక్ష్యం నెరవేరాలంటే ఆర్టిఐ చట్టం సెక్షన్ 19 (1) ప్రకారం అప్పిలేట్ అధికారుల పాత్ర కీలకమని,రైతు మరియు ఆర్టిఐ వరంగల్ జిల్లా అసెంబ్లీ ఇంచార్జ్ కూస సుదర్శన్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆర్టిఐ వరంగల్ జిల్లా అసెంబ్లీ ఇన్చార్జి, కూస సుదర్శన్ మాట్లాడుతూ... సమాచార హక్కు చట్టం అమలులో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులు (పిఐఓ) లు, ప్రధాన కర్తవ్యం గా వ్యవహరిస్తారని చెన్నారావుపేట మండలం ఖాదర్ పేట గ్రామానికి చెందిన రైతు కూస సుదర్శన్ తెలిపారు.అనేక సందర్భాల్లో అధికారులు తప్పుడు అసంపూర్ణ, లేదా తప్పుదోవ పట్టించే సమాచారాన్ని కాలయాపన చేస్తూ ఆలస్యంగా తప్పుడు సమాచారాన్ని అందిస్తున్నారని ఆయన ఆరోపించారు.ఇలాంటి పరిస్థితుల్లో ఆర్టిఐ దరఖాస్తుదారునైన నాకు న్యాయం చేకూర్చేందుకు ఆర్టిఐ యాక్ట్ సెక్షన్ 19 (1) ద్వారా కల్పించిన ఫస్ట్ అప్పీల్ ఒక కీలక రక్షణ వ్యవస్థగా పనిచేస్తుందని ఆయన వివరించారు.అప్పిలేట్ అథారిటీని ఆశ్రయించినప్పటికీ నిర్ణీత గడువు లోపల అడిగిన సమాచారం పిఐఓ ఇవ్వలేదన్నారు.సంబంధిత శాఖలోని ఫస్ట్ అప్పిలేట్ అథారిటీకి చట్టం ఇచ్చిన అధికారాలు పరిమితమైన వాటిని సమర్థవంతంగా వినియోగించి సరైన సమాచారం ఫస్ట్ అప్పిలేట్ అధికారికి పిఐఓ ఇచ్చిన సమాధానాన్ని సమగ్రంగా శాఖ రికార్డులను పరిశీలించి సవరించిన సంపూర్ణ సమాచారాన్ని నిర్దిష్ట గడువులో పూర్తి సమాచారం ఇవ్వాలని ఆదేశించే అధికారం ఉన్నప్పటికీ తప్పుదోవ పట్టించే సంకేతాలు చూపించి కారణం చెప్పకుండా తిరస్కరించే అధికారం ఎవరిచ్చారని ఆయన ప్రశ్నించారు..కోరిన సమాచారం తప్పుదోవ పట్టించే విధంగా ఫేక్ సమాచారం అలస్యంగా 30 రోజులు దాటిన తర్వాత ఇచ్చిన సంబంధిత అధికారికి సెక్షన్ 20 (1) ప్రకారం మండల రెవిన్యూ ఆఫీసులో విధులు నిర్వహించే పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారికి జరిమానా విధించి, కాలయాపన చేసి, తప్పుడు సమాచారం ఇచ్చిన ఆ అధికారిపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఆర్టిఐ సెక్షన్ 19 (3) ప్రకారం కలెక్టర్ కి రెండో అప్పీల్. దరఖాస్తు చేసినప్పటికీ అప్పిలేట్ అధికారులు తమ ఉత్తర్వులు తప్పిదాలను స్పష్టంగా నమోదు చేసి పరిష్కరించాలని కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.అవసరమైతే దరఖాస్తుదారులను రెండో అప్పీల్ కి మార్గ నిర్దేశం చేయవలసిన బాధ్యత ఉందని ఆయన తెలిపారు. ప్రస్తుత పరిస్థితిలో అనేకచోట్ల ఫస్ట్ అప్పిలేట్ అధికారులు చట్టాన్ని కఠినంగా అమలు చేయడం అంటే అత్యవసరమని సెక్షన్ 19 (1) ప్రకారం ఒక సాధారణ అప్పీల్ హక్కుగా కాకుండా పేదలకు పారదర్శక పాలనకు దారిచూపే శక్తివంతమైన ఆయుధంగా మారాల్సిన అవసరం ఉందని, ఆర్టిఐ వరంగల్ అసెంబ్లీ ఇన్చార్జి, రైతు, కూస సుదర్శన్ డిమాండ్ చేశారు.అడిగిన సమాచారం ఇవ్వకుండా తప్పించుకునే అధికారులపై అప్పీల్ ప్రక్రియలు కొనసాగిస్తూ.. తప్పు చేస్తున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి న్యాయపరంగా తన పోరాటం ఆగదన్నారు. ప్రథమ అప్పీల్ అధికారుల వద్ద చివరకు స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషన్ వరకు వెళ్లి భూ సమస్య మొదటగా వ్యక్తిగత అంశంపై పారదర్శకత పాలన సాధించేవరకు చట్టపరమైన పోరాటం చేస్తానని అన్నారు.ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు భూభారతి చట్టం 2025



లోని సెక్షన్ 4 (6) రూల్ 4 ప్రకారం భూమి స్వభావం సంక్రమించిన విధానం తప్పుగా నమోదైన భూమిని భూ భారతి చట్టంలోని 4 (5) రూల్ 4 ప్రకారం దరఖాస్తు పెట్టిన కూడా ఎందుకు జాప్యం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు..గత 12 సంవత్సరాల నుండి విరాసత్ పట్టా ఫౌతి కోసం ఎన్నో మార్లు 5 (3) నిర్దేశముల ప్రకారం దరఖాస్తులు చేసినప్పటికీ పరిష్కరించలేదన్నారు. భూ సమస్యపై న్యాయం కోసం అనేకమార్లు కార్యాలయాల చుట్టూ తిప్పించుకుంటూ ప్రజల సొమ్ముతో ఏసీలో కూర్చుని క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా జీతాలుగా తీసుకుంటున్న వీరిని ఏమనాలో ..! అర్థం కావడం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మే నెల చివరి వరకు ఆర్డిఓ రెవిన్యూ అధికారులు పరిష్కరించకపోతే ఉపలోకయుక్త కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం భూమి నాకే చెందుతుంది. స్వాధీనం చేసుకోవడానికి నాకు పోలీసులు రక్షణ కల్పించాలని కోరుచున్నాను. భూ కబ్జాదారుడు 2018లో రెవెన్యూ అధికారులను తప్పుదోవ పట్టించి అక్రమ పట్టా చేసుకున్నాడు. కాబట్టి రెవెన్యూ అధికారులు అతనికి నోటీసులు పంపి చట్టపరమైన చర్యల కోసం విచారణ వేగవంతం చేయాలని రైతు కూస సుదర్శన్ కోరుతున్నాడు.


# టీ బి పూర్తిగా నయమయ్యే వ్యాధి టీ బి అంతం మన పంతం టేకులపల్లి సర్పంచ్ కేసరి శ్రీ శైలజ



క్షయ వ్యాధి పరీక్షలు మందులు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నందున ఈ వ్యాధి పూర్తిగా నయం అవుతుందని టేకులపల్లి సర్పంచ్ శ్రీ శైలజ తెలిపారు ఈరోజు పెనుబల్లి మండలం పి హెచ్ సి లంకాసాగర్ పరిధిలోని టేకులపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో నిర్వహించిన టిబి ముక్త్ భారత్ అభియాన్ 2.0 కార్యక్రమాన్ని టేకులపల్లి సర్పంచ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా 128 మంది అనుమానిత క్షయ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించారు 78 మందికి అక్షరాలు తీశారు తమల పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి చికిత్స మరియు మందులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు బషరుద్దిన్ టీ బి నోడల్ ఆఫీసర్ నాగేశ్వరరావు ఎం ఎల్ పి హెచ్ పి సౌజన్య తిరుపతమ్మ పుల్లమ్మ అశోక్ ఏఎన్ఎం మంగతాయారు గ్రామపంచాయతీ కార్యదర్శి పుష్ప రాణి జిపి సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# సింగూర్ ప్రాజెక్ట్ అభివృద్ధికి మరో ముందడుగు 8.14 కోట్ల నిధులు మంజూరు జీవో విడుదల చేసిన ప్రభుత్వం

**- రైతు సంక్షేమం-తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం**



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Irrigation & CAD Department – Sangareddy District - "Operation & Maintenance - Painting to RC Gates, Hoist equipment, Stop log elements, Gantry crane of M.Bagareddy Singur Project, Singur(V), Pulkal(M), – Administrative approval - Accorded – Orders – Issued.

IRRIGATION & CAD (PROJECTS-II) DEPARTMENT

G.O.Rt.No.190 Dated:30.04.2026

Read the following:

1. G.O.Ms.No.45, Irrigation & CAD (Ser-II) Dept., Dt.28.12.2020.
2. From the Engineer-in-Chief (O&M), Hyderabad, Lr.No.ENC(O&M)/EE-I/DEE-II/AEE-II/SRD/Singur/3023, Dt.11.03.2026.

****

ORDER:

Government keeping in view of the circumstances reported by the Engineer-in-Chief (O&M), Hyderabad in the reference 2nd read above and after careful examination of the matter, hereby accord administrative approval for the work "Operation & Maintence - Painting to RC Gates, Hoist equipment, Stop log elements, Gantry crane of M.Bagareddy Singur Project, Singur(V), Pulkal(M), Sangareddy District" for an amount of Rs.814.00 Lakhs, subject to the following conditions:

1. The Chief Engineer (I), Sangareddy is responsible for correctness of the measurement, lead, datas and provisions made in the estimate.
2. The Chief Engineer (I), Sangareddy shall ensure that, there should not be any duplication of work with the other works.

2. The above expenditure shall be debited to the Head of Account:" 2700-01-800-00-26-270-272".

3. This order does not require the concurrence of Finance Department vide G.O 1st read above.

4. The Engineer-in-Chief (O&M), Hyderabad shall take necessary action accordingly.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

E.SRIDHAR
SECRETARY TO GOVERNMENT

సంగారెడ్డి జిల్లాలోని ఆందోల్ నియోజకవర్గం సింగూర్ ప్రాజెక్ట్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. =జ గేట్లు, హోయిస్ట్ పరికరాలు, స్టాప్ లాగ్ ఎలిమెంట్స్, గ్యాంట్రీ క్రేన్‌లకు పెయింటింగ్ ు నిర్వహణ పనులకు పరిపాలనా అనుమతి మొత్తం రూ. 8.14 కోట్ల నిధులు మంజూరు ఈ చర్యల ద్వారా ప్రాజెక్ట్ సామర్థ్యం పెరిగి, రైతులకు నీటి సరఫరా మరింత సమర్థవంతంగా అందేలా మార్గం సుగమం అవుతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న దామోదర్ రాజానరసింహ గారి నాయకత్వంలో ప్రభుత్వం అభివృద్ధి దిశగా దృఢమైన అడుగులు వేస్తోంది.

# జిల్లా బాలల పరిరక్షణ విభాగం మరియు హెల్త్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో అల్లాదుర్గం మండలం పి హెచ్ సి నందు ఊయలను ఏర్పాటు చేసిన అధికారులు

**ముఖ్య అతిథులుగా హాజరైన శ్రీమతి కొప్పుల లక్ష్మి శేషారెడ్డి**

ఆందోల్ నియోజకవర్గం లోని అల్లాదుర్గం మండలంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గౌరవ జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం మహిళ శిశు దివ్యాంగులు మరియు వయవృద్ధుల సంక్షేమ శాఖ మరియు జిల్లా బాలల పరిరక్షణ విభాగం మరియు హెల్త్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో (గ్రాఎజ) మండలం నందు ఊయాలను ఏర్పాటు చేయడం జరిగింది.దీని ముఖ్య ఉద్దేశం ఎవరైనా చిన్న పిల్లలని వద్దు అనుకున్నప్పుడు ముళ్లపొదలు చెత్త బుట్టలో వేయకుండా ఆ పిల్లలను తీసుకువచ్చి ఇక్కడ ఏర్పాటుచేసిన



ఉయ్యాలలో వదిలి వెసినచో ఆ పిల్లలను మహిళా శిశు సంక్షేమ శాఖ వారు రక్షించి ఆ పిల్లల రక్షణ సంరక్షణ బాధ్యత తీసుకొని వారిని అన్ని రకాలుగా ప్రయోజకులను చేయడం జరుగుతుంది, ఆదేవిధంగా ఈ ఉయ్యాలలో వేయలేనివారు మహిళా శిశు సంక్షేమ శాఖ వారికి పిల్లలు వద్దనుకున్నవారు తీసుకువచ్చి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారికి అప్పగించవచ్చు, 1098 కు సమాచారం ఇచ్చిన పిల్లలను శిశు సంక్షేమ వారొచ్చి తీసుకు వెళ్లడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్పర్సన్ శ్రీమతి.కొప్పుల లక్ష్మీ శేషారెడ్డి సీడీపీఓ : వై. పద్మలత ఎంపీడీఓ : వేద ప్రకాష్ రెడ్డి మెడికల్ ఆఫీసర్ : సారిక అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి గారు, మరియు డిసిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బాలకిషన్, ఆర్ ఐ పిరోజ్ , సూపెర్వైసర్ నాగమణి, వైద్య సిబ్బంది, ఏ డబ్ల్యూ టి ఎస్ వార్డు మెంబర్స్ యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ మహేష్, సర్పంచ్ హరీ,సర్పంచులు ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఇందిరమ్మ ఇళ్లు నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న వట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి కొప్పుల లక్ష్మి శేషారెడ్డి

**అల్లాదుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి**

అందోల్ నియోజకవర్గం అల్లదుర్గ్ మండల పరిధిలోని సీతానగర్ గ్రామంలో లింగాయొల్ల లక్ష్మీ నరసింహ గారి ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశ వేడుకలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన అల్లాదుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి గారు,వారి చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది తెలంగాణ ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డి గారి నేతృత్వం లోని ప్రభుత్వం, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నేది గౌరవనీయులు దామోదర్ రాజనర్సింహ గారి



ఆధ్వర్యంలో ప్రతి పేదవానికి సొంతింటి కల నిజం చేయాలనే లక్ష్యంతో "ఇందిరమ్మ ఇళ్లు" పథకాన్ని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకెళ్తోంది- ఇందిరమ్మ రాజ్య పాలన ప్రియమైన తెలంగాణ సోదర సోదరీమణులకు,అందరికీ ఆత్మగౌరవంతో కూడిన నివాసం ఉండాలన్నదే మన ప్రభుత్వ సంకల్పం. గతంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేయనంత అభివృద్ధి కార్యక్రమాలను మనప్రభుత్వం ఇందిరా గాంధీ గారు పేదల కోసం ఇళ్లు నిర్మించిన స్ఫూర్తితో, నేడు మన రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే అవకాశాన్ని కల్పిస్తున్నాం సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం తరపున 5 లక్షల ఆర్థిక సాయం అందించబడుతుంది అని శేషారెడ్డి గారు కొనిఅడారు డిసిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బాల కిషన్ యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ మహేష్ ,సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్, నాయకులూ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌లో అరుదైన లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్

**- బాలుడికి విజయవంతంగా లివర్ మార్పిడి చేసిన డాక్టర్లు ఉస్మానియా డాక్టర్ల బృందాన్ని అభినందించిన మంత్రి దామోదర రాజనర్సింహ**



గ్లైకోజెన్ స్టోరేజ్ డిసీజ్‌తో బాధపడుతున్న 18 నెలల చిన్నారికి విజయవంతంగా లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ 10 కిలోల బరువున్న బాలుడికి విజయవంతంగా లివర్ మార్పిడి చేసిన డాక్టర్లు తండ్రి లివర్ నుంచి కొంత భాగాన్ని సేకరించి, చిన్నారికి అమర్చిన ఉస్మానియా వైద్యుల బృందం 14 గంటల పాటు కొనసాగిన క్లిష్ట శస్త్రచికిత్స ఆరోగ్యశ్రీ పథకం కింద పూర్తిగా ఉచితంగా చికిత్స అందించిన డాక్టర్లు శస్త్రచికిత్స అనంతరం చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపిన డాక్టర్లు దేశంలో ప్రభుత్వ రంగంలో ఇలాంటి శస్త్రచికిత్సలు అత్యంత అరుదు అని తెలిపిన డాక్టర్లు ఉస్మానియా డాక్టర్ల బృందాన్ని అభినందించిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

# మొక్కజొన్న మార్కెట్లో రైతులపై వేసే దడువై, హామాలి చార్జీలను ప్రభుత్వమే భరించాలి

**ఎం సి పి ఐ యు పార్టీ చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్...**



చెన్నారావుపేట మండల కేంద్రంలో ఎంసిపిఐ యూ పార్టీ ఆధ్వర్యంలో మొక్కజొన్న మార్కెట్లో రైతులపై వేసే భారమైన హామాలి దడువాయి ఖర్చులను ప్రభుత్వమే భరించాలని ఎం సిపిఐ యూత్ మండల కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల పంటల ఉత్పత్తి ఖర్చులు పెరిగి పండించిన పంటలను కనీస మద్దతు ధర రాక ఆర్థిక సంక్షోభం లో ఉన్నారని ఇలాంటి పరిస్థితుల లో ఉన్న రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని అన్నారు పంట పండించిన రైతులు మార్కెట్లో అమ్ముకునే సందర్భంలో అమాలి, దాడువై రైతులపై వేయకుండా ఇతర చార్జీలను మార్కెట్ బడ్జెట్ నుంచి భరించి రైతులను ఆదుకోవాలని అన్నారు అలాగే రెగ్యులర్గా కాంటాలు ,ట్రాన్స్పోర్ట్ ఎక్కువ మొత్తం చేయాలని గన్నిసంచులు రైతులకు అందించాలని అన్నారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో సాంబయ్య , మల్లయ్య, బాలు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# డాకూర్ గ్రామంలో హెల్త్ క్యాంప్ ను ప్రారంభించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ

**- ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రజారోగ్యాన్ని బలోపేతం చేస్తున్నాం**
**- ప్రజలు డాక్టర్ సూచనలు లేకుండా పెయిన్ కిల్లర్లను వాడొద్దు.**
**- ఆందోల్ ను హెల్త్ హబ్ గా అభివృద్ధి చేస్తున్నాం.**
**- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడి.**

ఆందోల్ నియోజకవర్గం లోని ఆందోల్ మండలం డాకూర్ గ్రామంలో ధర్మశాస్త్ర ఫౌండేషన్ - సహార హాస్పిటల్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ను మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించడానికి వైద్య, ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామన్నారు. క్యాన్సర్, డయాలసిస్, గుండె సంబంధ , చీజణ చికిత్స లను కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ



ఆసుపత్రిలో ఉచితంగా అందిస్తున్నామన్నారు. డాకూర్ గ్రామానికి చెందిన ప్రజల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకోవడానికి గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు వెన్ను, కీళ్ల నొప్పుల కోసం డాక్టరు సూచనలు లేకుండా విరివిగా పెయిన్ కిల్లర్ మందు గోళీలు వాడటం వల్ల మూత్రపిండాల లో సమస్యలు వస్తాయని మంత్రి వెల్లడించారు. డాక్టర్ సూచనలు, మందుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందు గోలిలు వాడొద్దని సూచించారు. గ్రామ ప్రజలు వైద్య చికిత్సల కోసం దగ్గర్లో ఉన్న జోగుపేట ప్రభుత్వ ఆసుపత్రి, సంగారెడ్డి లోని జిల్లా ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్సలు ఉచితంగా అందిస్తున్నామన్నారు ప్రజలు వాటిని వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాదులో క్యాన్సర్ నివారణ కోసం సహారా ఆస్పత్రిలో గ్రామానికి చెందిన సాహసం రాష్ట్ర అధ్యక్షులు, సామాజిక కార్యకర్త డా . ముప్పారం ప్రకాశం ను పరామర్శించడం జరిగిందన్నారు. సామాజిక కార్యకర్త ముప్పారం ప్రకాశం క్యాన్సర్ చికిత్సకు సహారా ఆసుపత్రిలోని వైద్యులు సరైన చికిత్సను అందించడంతో ప్రకాశం త్వరగా కోలుకున్నారన్నారు. డా. ముప్పారపు ప్రకాశం రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. క్యాన్సర్ అని తెలిసిన వెంటనే ప్రకాశానికి విలువైన క్యాన్సర్ నివారణకు అవసరమైన మందులను ఉచితంగా అందించి అండగా నిలిచారని వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి కృతజ్ఞతలు తెలిపారు. సహారా ఆసుపత్రి వారు డాకూర్ గ్రామంలో మెడికల్ క్యాంపు పెట్టి ప్రజల ఆరోగ్య స్థితిగతులను స్క్రీనింగ్ చేయడాన్ని మంత్రి స్వాగతించారు. ఆశ వర్కర్లను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంపు లో పాల్గొన్న సహారా హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది కి ప్రశంస పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డిఎంహెచ్ఓ వసంత్ కుమార్, ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు హెల్త్ క్యాంపులో పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఉన్న రమేష్ను పరామర్శించిన ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

**- ప్రతీ కార్యకర్తకు అండగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**



ఆత్మకూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పొగాకుల రమేష్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న హనుమకొండ డిసిసి అధ్యక్షులు,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గురువారం ఆయనను పరామర్శించారు.రమేష్ నివాసానికి వెళ్లిన ఇనగాల రమేష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని మనోధైర్యాన్ని నింపారు.ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు.రమేష్ కుటుంబానికి అవసరమైన వైద్య సహాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఏదైనా అత్యవసర పరిస్థితి ఉంటే నేరుగా తనను సంప్రదించాలని కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో మెరిసిన కాకతీయ అపోలో విద్యార్థులు



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో నందిగామ పట్టణంలోని కాకతీయ అపోలో విద్యా సంస్థకు చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు ఈ సందర్భంగా విద్యాసంస్థకు చెందిన షేక్ నసీమా నాజ్ 590 సిహెచ్ సాహితి 587 తను శ్రీలక్ష్మి 585 కే నాగలక్ష్మి 585 సాధించారు అంతేకాకుండా 500 మార్కులుపైగా 104 మంది విద్యార్థులు సాధించి 99 పాస్ పర్సెంట్ తో ముందంజలో మార్కులు సాధించి మెరుగైన ప్రతిభ కనబరిచారు ఈ ఫలితాలు విద్యార్థుల కృషి ఉపాధ్యాయుల అంకితభావం తల్లిదండ్రుల సహకారం కలయికగా నిలిచాయని ప్రిన్సిపాల్ కాపా రవీంద్ర పేర్కొన్నారు విద్యార్థుల విజయోత్సాహం పాఠశాల ఆవరణలో ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కాపా రవీంద్ర మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని చేరుకునేలా మేము సమగ్ర శిక్షణ అందిస్తున్నాము ఈ ఫలితాలు మా కృషికి నిదర్శనం అని పేర్కొన్నారు విద్యార్థుల క్రమశిక్షణ కఠోర సాధన ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు విద్యార్థుల పట్టుదలను కొనియాడుతూ రాబోయే విద్యా దశల్లో కూడా ఇదే ఉత్సాహంతో ముందుకు సాగాలని సూచించారు విద్యార్థుల ఈ విజయాలు ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తాయని విద్యా వర్గాలు అభిప్రాయపడ్డాయి ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్స్ కాపా భారతి కాపా కార్తీక్ కాపా స్ఫూర్తి కాపా సుష్మ ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు

# పదవ తరగతి ఫలితాలలో శ్రీ భాషిత పాఠశాల విద్యార్థుల అఖండ విజయం



ఆర్మూర్ లోని శ్రీ భాషిత పాఠశాల విద్యార్థులు, 2025-26 సంవత్సరం పదవ తరగతి (ఎస్ ఎస్ సి) ఫలితాలలో విశేష ప్రతిభ కనబరచి అద్భుత విజయాన్ని సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ తమ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి, పాఠశాల పేరు ప్రతిష్టలను మరింతగా పెంచారని తెలిపారు.విద్యార్థులు, కృత్తిక 563, నైతిక 558, శ్రుతిక 552, ధనరాజ్ ,మనితేజ 541 మార్కులు సాధించి, స్కూల్ టాపర్లుగా నిలిచారు.మొత్తంగా 31 మంది విద్యార్థుల్లో, 15మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించి ఉత్తీర్ణులయ్యారు. మిగితా 16 మంది 67 శాతం పైగా 500 లోపు మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. ఈ విజయం, శ్రీ భాషిత పాఠశాల యొక్క శ్రద్ధ, క్రమశిక్షణ, మరియు నాణ్యమైన బోధనకు నిదర్శనం అని, ఈ విజయానికి కారణమైన విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల సహకారం కారణమని పాఠశాల కరస్పాండెంట్ తెలిపారు. అట్టి తోడ్పాటును అందించిన ప్రతీ ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు ఆయన తెలియజేశారు.భవిష్యత్తులో కూడా విద్యార్థులు ఇలాంటి అద్భుతమైన ఫలితాలను సాధిస్తూ తల్లిదండ్రుల, పాఠశాల కీర్తిని మరింతగా పెంచాలని శ్రీ భాషిత పాఠశాల కరస్పాండెంట్ సుందర్ ఆకాంక్షించారు.

# ప్రజల్లో న్యాయ అవగాహన పెంపుకు న్యాయ విజ్ఞాన సదస్సు

**- ప్రజల్లో చైతన్యం అవసరం ఆడెపు వేణు, లోక్ అదాలత్ సభ్యులు**

ప్రజలకు న్యాయంపై అవగాహన పెంపొందించి, అందరికీ సులభంగా న్యాయం అందించాలనే లక్ష్యంతో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని లోక్ అదాలత్ సభ్యులు, న్యాయవాది శ్రీ. ఆడెపు వేణు అన్నారు.గురువారం వీర్నపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన




న్యాయమూర్తి శ్రీమతి పి.నీరజ ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి/కార్యదర్శి, డి ఎల్ ఎస్ ఏ శ్రీ. పి.లక్ష్మణాచారి సమన్వయంతో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయ అవగాహన ప్రతి పౌరుడికి అత్యవసరమని, చట్టాల గురించి తెలిసి ఉంటేనే వ్యక్తి తన హక్కులను రక్షించుకోగలడని తెలిపారు. సమాజంలో బలహీన వర్గాలు, మహిళలు, పిల్లలు, వృద్ధులు తమ హక్కులను వినియోగించుకునేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని వివరించారు. ఈ సదస్సులో లోక్ అదాలత్ సభ్యులు గుర్రం ఆంజనేయులు, న్యాయవాదులు తవుటు మధుసూదన్, గ్రామ సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న, ఉప సర్పంచ్ జక్కు నరేష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నాంపల్లి గుట్టలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహణ

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం దత్తత దేవాలయమైన నాంపల్లి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిదే వైశాఖ శుద్ధ చతుర్దశి గురువారం సందర్భంగా విశేష కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఉదయం 6.30 గంటలకు అభిషేకం, బలిహరణం నిర్వహించగా, ఉదయం 10.30 గంటలకు శ్రీ భూనీలా సమేత లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం నివేదన, తీర్థప్రసాదాల పంపిణీ చేశారు. కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.సాయంత్రం పూర్ణాహుతి, బలిహరణం, మంగళాశాసనం, తీర్థప్రసాద కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో కన్యాదాతలుగా రాచకొండ శ్రీ రామాచార్యులు, శ్రీమతి సంధ్య



పాల్గొనగా, కళ్యాణోత్సవ దాతలుగా కరీంనగర్కు చెందిన కోటోజు శ్రీనివాస్, శ్రీమతి సుష్మ పాల్గొన్నారు ఆలయ అర్చకులు, వేద పండితులు అంగరంగ వైభవంగా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నీడ కై టెంట్లు, కూలర్లు, చలువ పందిళ్లు త్రాగునీరు ఏర్పాటు చేశారు.



స్వామివారి కళ్యాణ మండపాన్ని రంగురంగుల పూలతో అలంకరించి, గ్రీన్ మ్యాట్స్, అరటి తోరణాలు, మామిడి ఆకులతో సుందరంగా తీర్చిదిద్దారు.ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో కళ్యాణోత్సవంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆదర్శంగా తీసుకోవాలి.

- వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా.
- ఉప్పరపల్లి జడ్పీ హైస్కూల్‌లో చిల్డ్రన్స్ పార్లమెంట్, బాల పంచాయత్ కార్యక్రమం విజయవంతం....
- తల్లిదండ్రులు మొత్తం పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలి...



వరంగల్ జిల్లాలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో చిల్డ్రన్స్ పార్లమెంట్ కార్యక్రమంలో భాగంగా బాల పంచాయతీ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద మరియు జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు పార్లమెంట్ విధానాన్ని అనుకరించి చర్చలు, వివిధ సమస్యలపై అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ ప్రజాస్వామ్య పద్ధతులను ప్రదర్శించారు. వివిధ రకాల సమస్యలను గురించి ప్రస్తావించారు. వాటికి పరిష్కార మార్గాలను వెతికారు. లీడర్లుగా ఎదిగేందుకు దోహదమయ్యే అంశాలను గురించి చర్చించారు. 15 మంది విద్యార్థులతో బాల పంచాయతీ నిర్వహించారు. విద్యార్థుల ప్రతిభను ప్రశంసించిన ముఖ్య అతిథులు, చిన్న వయస్సులోనే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ, చిల్డ్రన్స్ పార్లమెంట్ ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, బాధ్యతాయుత భావన పెరుగుతాయని చెప్పారు. భారతదేశము ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని, భారత పార్లమెంటరీ విధానం ప్రపంచమంతటా ప్రశంసిస్తుందని ఈ వ్యవస్థను బలోపేతం చేయడం బాల పార్లమెంట్ ఉద్దేశం అని తెలిపారు. ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. 500 మార్కులకు పైగా పలువురు విద్యార్థులు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మండల స్థాయిలో ప్రభుత్వ విభాగంలో 530 మార్కులు పొందిన అక్షితను అభినందించారు. ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులంతా సహకరించాలని కోరారు. తల్లితండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని, అత్యున్నత అర్హతలు కలిగిన అన్ని వసతులు కలిగిన ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థుల తల్లిదండ్రులు సానుకూల ధోరణితో ఉండి తమ పిల్లల్ని చేర్పించాలని కోరారు. జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని భవిష్యత్తులో మంచి నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులతో ప్రజాస్వామ్య పద్ధతులను గురించి, పార్లమెంటరీ విధానం గురించి వివిధ రకాల కృత్యాలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి డాక్టర్ బాలకృష్ణ, తాసిల్దార్, ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం తేజావత్ జయ, వివిధ శాఖల అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బైకు అదుపుతప్పి వ్యక్తికి తీవ్రగాయాలు సమయానికి స్పందించిన 108 సిబ్బంది పైలట్ నాగరాజు, ఈ ఎం టి రాహుల్



గుగులోత్ రమేష్ (బొల్లికొండ గ్రామం) నర్సంపేటలో ఆసుపత్రిలో ఉన్న బంధువులను చూసుకొని తిరిగి ఇంటికి వెళు ్తండగా, చెన్నారావుపేట మండలం ఖాదర్‌పేట గ్రామ శివారు మూలమలుపు వద్ద బైకు అదుపుతప్పి రోడ్డుపై పడిపోయాడు. ఈ ప్రమాదంలో ఆయనకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఘటనను గమనించిన ప్రయాణికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే 108 సిబ్బంది వైనల నాగరాజు, రాహుల్ ఘటనాస్థలికి చేరుకొని గాయపడిన రమేష్‌ను నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్నారు.

# డిపిఆర్ఓగా పదోన్నతి పొందిన ప్రేమలతకు అభినందనలు తెలియజేసిన, టి డబ్ల్యూ జె ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఈసీ నెంబర్ జన్ను శ్రీనివాస్ బాబు



వరంగల్ జిల్లా డిపిఆర్ఓగా పదోన్నతి పొందిన, ప్రేమలత కు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా ఈసీ నెంబర్ జన్ను శ్రీనివాస్ బాబు డిపిఆర్ఓ ఆఫీసులో ప్రేమలతను మర్యాదపూర్వకముగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంలో సీనియర్ జర్నలిస్ట్ మాట్లాడుతూ ఆమె పదోన్నతి ప్రజా సంబంధాలకు శు భదాయకంగా ఉండాలన్నారు. మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా ద్వారా పరిపాలన యంత్రాంగం మరింత బలోపేతం అవుతుందన్నారు పాత్రికేయ విలువలను గౌరవిస్తూ పారదర్శకంగా సమాచార వ్యవస్థను అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో ఉన్నటువంటి ప్రజల మన్ననలు పొందిన ప్రేమలత కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# డిక్లరేషన్ పేరుతో తెలంగాణ రైతాంగాన్ని వంచించిన చోటే,

# మే 6న వరంగల్ లో భారీ రైతు సభ

- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బిఆర్ఎస్ సమర శంఖం
- ండున్నర ఏళ్ళైనా రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చలేదు...
- బిఆర్ఎస్ నాయకుడు తోట సుదర్శన్...

రాష్ట్ర రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాలుగా మోసం చేస్తుందని, నర్సంపేట పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు తోట సుదర్శన్ అన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ పేరిట అబద్ధపు హామీలు ఇచ్చి అధికారలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్ళు గడిచిన ఏ ఒక్క హామీని నెరవేర్చారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ చేసిన మోసాన్ని ఎండగట్టేందుకు రైతు డిక్లరేషన్ ప్రకటించిన వరంగల్ లోనే మే 6న భారీ ఎత్తున రైతు సభను విజయవంతం చేయాలని పత్రిక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. నాలుగేళ్ల కింద కాంగ్రెస్ నేతలు వరంగల్ వేదికగా ప్రకటించిన డికెలరేషన్ తో తెలంగాణ రైతాంగాన్ని వంచించారని, అధికారంలోకి వచ్చాక ఇచ్చిన ఏ ఒక్క హామీలను అమలు చేయకపోవడం కపట మోసం కాదా అని ప్రశ్నించారు. డిక్లరేషన్ పేరుతో రైతులకు కళ్ళబొల్లి మాటలతో కాంగ్రెస్ చేసిన మోసాన్ని రైతన్నలకు గుర్తు చేసేలా సభ



నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



ఆత్మకూరు పేద ప్రజల ఆత్మగౌరవ ప్రతీకగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని హనుమకొండ డిసిసి అధ్యక్షులు, వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అన్నారు. ఆత్మకూరు గ్రామంలో లబ్ధిదారుడు మంతుర్తి ఓదెలు నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం వేడుకకు హనుమకొండ డిసిసి అధ్యక్షులు మరియు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ఓదెలు కుటుంబసభ్యులతో రిబ్బన్ కట్ చేపించి ఇంటిని ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, గత ప్రభుత్వం పేదలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూసిందని, కానీ నేటి ప్రజా ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపించి పేదలకు శాశ్వత నివాసాలను కల్పిస్తోందని పేర్కొన్నారు. ఇంటి నిర్మాణంలో దశలవారీగా నిధులు విడుదల చేస్తూ లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి పర్వతగిరి మహేశ్వరి మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నందిగామ నారాయణ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల లో ప్రభంజనం




ఆంధ్రప్రదేశ్ పదవ తరగతి (ఎస్ఎస్సి ) 2025 – 26 ఫలితాల్లో నందిగామ నారాయణ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ అసాధారణ ప్రతిభ కనబరిచి పట్టణంలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలగా ప్రభంజనం సృష్టించింది ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కుమారస్వామి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో పాఠశాలకు చెందిన విద్యార్థిని సీతంశెట్టి తనూజ 600 మార్కులకు గాను 596 మార్కులు సాధించి నందిగామ టౌన్ ఫస్ట్ గా నిలిచింది మరో విద్యార్థిని సూర కృష్ణ పల్లవి 595/600 మార్కులతో టౌన్ రెండోవ స్థానాన్ని దక్కించుకోగా సాధు 593/600 మార్కులు కాసరగడ్డ కార్తిక 590/600 మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారని అన్నారు పాఠశాల నుండి పరీక్షలకు హాజరైన మొత్తం 89 మంది విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించడం పట్ల క్లస్టర్ ప్రిన్సిపాల్ శివరామకృష్ణ మరియు ప్రిన్సిపాల్ కుమార్ స్వామి హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా క్లస్టర్ ప్రిన్సిపాల్ శివరామకృష్ణ మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్య ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణ వల్లే ఈ విజయం సాధ్యమైందని కొనియాడారు ప్రిన్సిపాల్ కుమార్ స్వామి విద్యార్థులను వారి తల్లిదండ్రులను అభినందిస్తూ భవిష్యత్తులో కూడా ఇదే విధమైన ఫలితాలను సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు విజేతలకు పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు

# జహీరాబాద్‌లో వైభవంగా పునరుత్థాన పండుగ సువార్త మహాసభలు



జహీరాబాద్ పట్టణంలోని మేరీమాత చర్చి ఎదురుగా జహీరాబాద్ క్రైస్తవ సమాజం ఆధ్వర్యంలో క్రైస్తవ మహాసభలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని సందడి చేశారు. సురేష్ కుమార్ షెట్కార్ పార్లమెంట్ సభ్యులు ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు చంద్రశేఖర్ మాట్లాడుతూ:”యేసు క్రీస్తు పవిత్ర బోధనలు మన ప్రాంతంలో ప్రతిధ్వనించడం చాలా సంతోషకరం. క్రైస్తవులందరూ క్రీస్తు చూపిన ఆధ్యాత్మిక మార్గంలో నడుస్తూ, ఆయన బోధనలను నిత్య జీవితంలో అనుసరించాలి. మన జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలందరిపై యేసు ప్రభువు చల్లని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను.”ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు: తన్వీర్ మాజీ ఇండస్ట్రియల్ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గారు న్యాలకల్ మండల అధ్యక్షులుఅశోక్ కోహిర్ మున్సిపల్ ఛైర్మన్ భాస్కర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ మాజీ ఎంపీటీసీ తిరుపతి రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ వీరితో పాటు క్రైస్తవ సమాజ సభ్యులు, విశ్వాసులు మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు



గంభీరావుపేట మండల కేంద్రంలోని బరిగల గూడెం కు చెందిన మోతే బాబాయి రాజయ్య దంపతులకు నూతనంగా ఇల్లు నిర్మించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నుండి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగింది,
ఈ సందర్భంగా ఈరోజు మెజర్మెంట్ ప్రకారం ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి ముగ్గు పోసి భూమి పూజ చేయడం జరిగింది అదేవిధంగా లబ్ధి పొందిన వారు రేవంత్ సర్కారుకు కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో మల్యాల రాజవీర్ నాంపల్లి గౌరీ శంకర్ ప్రవీణ్ వార్డు సభ్యులు గ్యార దేవరాజ్ నరేష్ వర్మ గంధ్యడపు శంకర్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# కెసిఆర్ కప్ క్రికెట్ కిట్లను క్రీడాకారులకు అందజేసిన చల్మెడ



నమస్తే ఇందూర్ వార్త

యువ క్రీడాకారులను ప్రోత్సహించడానికి కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించగా ఇటీవల దిగ్విజయంగా ముగిసింది. ఇందులో భాగంగా పాల్గొన్న జట్లకు ప్రోత్సాహకంగా ఉండేందుకు వేములవాడ అర్బన్ మండలంలోని ఆరు జట్ల క్రికెట్ క్రీడాకారులకు గురువారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కెసిఆర్ కప్ తో క్రికెట్ క్రీడాకారులకు క్రీడా స్ఫూర్తి పెంపొందడమే కాకుండా గ్రామీణ స్థాయి నుండి క్రీడాకారులు తమ ప్రతిభను చాటారన్నారు. టోర్నమెంట్ లో పాల్గొన్న అన్ని జట్లకు క్రికెట్ కిట్లను అందజేసి వారికి ప్రోత్సాహంగా ఉండడమే కాకుండా భవిష్యత్తులో ఇలాంటి క్రీడలను ప్రోత్సహించి క్రీడాకారులను వెలికి తీస్తామని తెలిపారు. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడల పట్ల ఆసక్తి చూపేందుకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎప్పుడు ముందున్నారని గుర్తు చేశారు.

# షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం... వ్యవసాయ పనిముట్లు, వరి గడ్డి దగ్ధం...



గన్నేరువరం మండలంలోని చాకలవాని పల్లె గ్రామ శివారులో షార్ట్ సర్క్యూట్ కారణంగా గురువారం అగ్ని ప్రమాదం జరిగింది. విద్యుత్ వైర్లు ఒకదాని కొకటి తగలడంతో మంటలు చెలరేగినట్లు స్థానికులు తెలిపారు.
ఈ ఘటనలో సుమారు 20 ఎకరాల వరి గడ్డి పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చినా, అప్పటికే గణనీయమైన నష్టం సంభవించింది.అగ్ని ప్రమాదంలో కూన శేఖర్‌కు చెందిన వ్యవసాయ పనిముట్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. సుమారు 50 వేల ఇష్టం జరిగినట్లు తెలిపారు. రేపాక రాజయ్యకు చెందిన మూడెకరాల వరికట్టలు కాలిపోయాయి. చెలరేవుతున్న మంటలను ఫైర్ సేఫ్టీ సిబ్బంది చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. నష్టపోయిన తమను ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# గుండెపోటుతో మున్సిపల్ కార్మికుడి మృతి..

**కుటుంబ సభ్యులను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**



వేములవాడ మున్సిపల్ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న వేములవాడ పట్టణం సుభాష్ నగర్ కు చెందిన చింతల్ తాడెం లింగయ్య ఈరోజు గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. ఈ విషయం తెలుసుకున్న వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు వెంటనే చేరుకుని, లింగయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చుతూ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లింగయ్య మరణవార్తతో పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, మున్సిపల్ కార్మికులు పాల్గొని నివాళులర్పించారు.

# పదవి విరమణ పొందుతున్న జూనియర్ అసిస్టెట్ మల్లయ్య కి ఆత్మీయ వీడ్కోలు



జిల్లా పోలీస్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెట్ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న మల్లయ్య ను ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ చంద్రయ్య పూలమాల వేసి శాలువతో ఘనంగా సన్మానించారు.
పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని ఈసందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన మీ సేవలు మరువమని,పదవి విరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే కాని వ్యక్తిత్వానికి కాదని అదనపు ఎస్పీ కొనియాడారు.ఈకార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి పద్మ, సూపరింటెండెంట్లు,సీనియర్,జూనియర్ అసిస్టెంట్స్, కార్యాలయ సిబ్బంది , మల్లయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఇనుప సలాకి ఛాతిలో దూసుకుపోయిన ప్రమాదంలో ప్రాణాలు కాపాడిన 108 సిబ్బంది

**సమయస్ఫూర్తితో స్పందించిన ఈఎంటి రవి, పైలట్ అమర్**

వరంగల్ జిల్లా రామన్నపేట ప్రాంతంలో గురువారం జరిగిన ప్రమాదంలో సలాకి ఛాతిలో దూసుకుపోవడంతో తీవ్రమైన రక్తస్రావంతో బాధపడుతున్న వ్యక్తిని 108 అంబులెన్స్ సిబ్బంది సమయస్ఫూర్తితో రక్షించారు.రోడ్ పనుల కోసం వెళ్లిన వల్లెల లింగయ్య అక్కడ జారి పడటం వల్ల ఇనుప సలాకి నేరుగా ఛాతి భాగాన్ని దాటుతూ గంభీర గాయానికి గురయ్యాడు. తీవ్ర నొప్పితో అల్లాడుతున్న లింగయ్యను గమనించిన స్థానికులు వెంటనే 108 సేవలకు సమాచారం అందించారు.కొద్దిసేపులోనే చేరుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది ఈ ఎం టి రవి, పైలట్ అమర్ గాయాన్ని పరిశీలించి



వెంటనే వౌండ్ కేర్, స్టెరైల్ డ్రెస్సింగ్, గేజ్ ప్యాడ్లతో రక్తస్రావ నియంత్రణ చేపట్టి బాధితుడి ప్రాణాలను నిలబెట్టారు. ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం లింగయ్యను పరిస్థితి స్థిరంగా ఉండేలా చూసుకుంటూ సమీపంలోని చికిత్స కోసం తరలించారు.సమస్యాత్మక పరిస్థితుల్లో వేగంగా స్పందించి ప్రాణాలను రక్షించిన 108 సిబ్బంది సేవలను స్థానికులు ప్రశంసిస్తున్నారు.
37

# జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో సమావేశం..

**(నమస్తే ఇందూరు) కామారెడ్డి జిల్లా బాన్సువాడ ఏప్రిల్ 30:**

జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశం మందిరం లో అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన కమిటి సభ్యులతో సమావేశం నిర్వహించి జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు 252 జి ఓ ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా అర్హులైన జర్నలిస్టులకు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ద్వారా అక్రిడిటేషన్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరగాలని తెలిపారు. ఈ సందర్బంగా అక్రిడిటేషన్ కొరకు దరఖాస్తులు చేసుకున్న వాటిని పరిశీలించి, ఈ నెల 30 వరకు ముగియనున్న అక్రిడిటేషన్ కాలపరిమితిని వచ్చే నెల మే 31 వరకు పొడిగించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో డిపిఆర్ఓ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# లక్ష్యాన్ని చేదించిన లక్ష టాలెంట్ స్కూల్ మండల స్థాయిలో ప్రథమ ద్వితీయ సాధించిన లక్ష్య టాలెంట్ స్కూల్ 100% ఉత్తీర్ణతతో అత్యుత్తమ ఫలితాలు




పెనుబల్లి మండలానికి చెందిన లక్ష్య టాలెంట్ స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో మండలంలో ప్రథమ ద్వితీయ స్థానాలు తగ్గించుకున్నారు లక్ష్య స్కూల్ కి చెందిన ఇమ్మడి సుస్మిత 588/600 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానంలో నిలిచారు అదే పాఠశాలకు చెందిన మామిళ్ళ హేమ కీర్తి 586/600 మార్కులు సాధించి మండల ద్వితీయ స్థానంలో నిలిచారు తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు పదవ తరగతిలో మండల టాపర్లుగా నిలిచినందుకు తమ స్కూల్ కి గర్వకారణంగా ఉందని లక్ష టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ ఈశ్వర్ హర్షం వ్యక్తం చేశారు

# రైతుల పంట పొలాల్లో ఉన్న మొక్కజొన్న పంటకు అకస్మాత్తుగా అగ్ని ప్రమాదం..



కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని మద్నూర్ మండలం శేఖాపూర్ గ్రామంలో నిన్న రాత్రి పంట పొలాల్లో జరిగిన అగ్ని ప్రమాదంలో మొక్కజొన్న పంట విస్తారంగా కాలిపోయింది. ఈ ఘటనతో గ్రామంలోని రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూశారు.విషయం తెలుసుకున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు గురువారం ఉదయం గ్రామానికి చేరుకుని బాధిత రైతుల పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడి ఘటనపై పూర్తి వివరాలు సేకరించారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలను సమగ్రంగా విచారణ చేయాలని అధికారులను ఆదేశించారు.
అలాగే పంట నష్టాన్ని అంచనా వేసి వెంటనే నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. రైతులు ఎదుర్కొన్న నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచిస్తూ, ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా కల్పించారు.

# 62 మంది చిన్నారులకు సైకిళ్లు పంపిణీ చేసిన జగ్గారెడ్డి

**పేర్లు నమోదు చేయించుకున్న చిన్నారులకు విడతల వారీగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమం**



సంగారెడ్డి పట్టణంలోని వివిధ పాఠశాలల్లో చదువుతున్న 62 మంది చిన్నారులకు జగ్గారెడ్డి ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు తమ కార్యాలయంలో పేర్లను నమోదు చేయించుకున్న విద్యార్థులకు విడతల వారీగా సైకిళ్లు అందిస్తున్నామని వివరించారు. సైకిళ్ళ పంపిణీ సందర్భంగా చిన్నారులతో జగ్గారెడ్డి ముచ్చటించారు. తాము ఇంటి నుంచి పాఠశాలకు పోయి వచ్చేందుకు ఈ సైకిళ్ళు కావాలని అడిగినట్లు విద్యార్థులు జగ్గారెడ్డికి వివరించారు. 25మంది బాలికలు, 37 మంది బాలురకు సైకిల్స్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేర్యాల ఆంజనేయులు, జార్జ్ మాథ్యూస్, కూన సంతోష్, కిరణ్ గౌడ్, శ్రీకాంత్, మహేష్ ముదిరాజ్, రాజు, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

**Printed and Published by Chettaboina Swamy on behalf of Nethra manpower, and Printed at Thrinethra printar Publishers, Kondapoor Village, Rajampet Mandal, Kamareddy District-503110 Telangana Editor: Chettaboina Swamy, Phone: 9440023590, RNI TGTEL/25/A1412**